అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 08 ఆగష్టు 2025 పేజీలు : 04

జనసేన పార్టీలో రచ్చకెక్కిన అంతర్గత విభేదాలు.!!

- ఇద్దరు నాయకుల మధ్య కొనసాగుతున్న కోల్డ్‌వార్
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న క్యాడర్
- స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావితం చేయనున్న సంఘటనలు
- అధిష్టానం సీరియస్

గుంతకల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త

నియోజకవర్గం జనసేన పార్టీలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. కొన్నాళ్లుగా ఇద్దరు నాయకుల మధ్య కొనసాగుతున్న విభేదాలు బహిర్గత మయ్యాయి. దీంతో పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారి ఆధిపత్యం కోసం పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా జనసేన పార్టీ అధికారంలో వుంది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేయాలని, నాయకులు, కార్యకర్తలు కార్యాచరణతో వున్నారు. మున్సిపాలిటీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో సీట్లను కైవసం చేసుకోవడానికి ఇదే మంచి తరుణమని ఆశలు పెట్టుకున్నారు. ఇలాంటి సమయంలో ఈ సంఘటనలు పార్టీపై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. పార్టీలోని నాయకులే బహిరంగంగా విమర్శలు చేసుకుంటుంటే సీట్లను ఎలా సాధిస్తారని కూటమి పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం పార్టీలోని వీరమహిళలు పార్టీ నాయకులపై విమర్శలు చేయడంతో వార్ మొదలైంది. నాయకులు తమను పట్టించుకోవడంలేదని మీడియా ముందు బహిర్గతం చేశారు. దీంతో నియోజకవర్గం సమన్వయకర్తగా కొనసాగుతున్న వాసగిరి మణికంఠ పార్టీ నాయకులపై బహిరంగ విమర్శలు చేస్తే సహించేది లేదని మహిళలు పరోక్షంగా పూల రమణను హెచ్చరించారు. పార్టీ ఆదేశాల మేరకు వారిపై పరువు నష్టం దావా కూడా వేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ విధివిధానాలను విస్మరిస్తే న్యాయపరమైన, చట్టపరమైన కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలు మరింత రచ్చ కెక్కాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటూ వస్తున్న పూల రమణ వాసగిరి మణికంఠపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నీవల్లే పార్టీ భ్రష్టు పట్టిపోతుందని ఆగ్రహించారు. సొంత పార్టీలోని మహిళలపై పరువునష్టం దావా ఎలా వేస్తావని ప్రశ్నించారు. నిన్న మొన్న పార్టీలోకి వచ్చి అజమాయిషీ చెలాయిస్తానంటే కుదరదని తేల్చి చెప్పారు. ప్రజారాజ్యం పార్టీ నుండి కొణిదెల కుటుంబాన్ని అంటిపెట్టుకొని పనిచేస్తున్నామని గుర్తుచేశారు. జనసేన పార్టీలో 126 సభ్యత్వాలు చేయించానని, అందులో 40కిపైగా మహిళా సభ్యత్వాలు వున్నాయన్నారు. మణికంఠ తన అహం తగ్గించుకోవాలని హితువు పలికారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు కూడా ఆయన వ్యవహార శైలిపై అసంతృప్తిగా వున్నారని చెప్పారు. ఈ విషయంపై అధిష్టానం సీరియస్‌గా వున్నట్లు సమాచారం. వివాదం ఇలాగే కొనసాగితే ఎలాంటి చర్యలకైనా వెనుకాడేదిలేదని అధిష్టానం అంతర్గతంగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. విభేదాలు వీడి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తారో, పంథాలకు పోయి అధినేత ఆగ్రహానికి బలవుతారో వేచి చూడాల్సిందే.

రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా పెనికిలపాటి వెంకటరమణకి రాష్ట్రస్థాయి పదవి

ఆంధ్ర ప్రదేశ్ అగ్నిమాపక డైరెక్టర్ జనరల్గా బాధ్యతలు తీసుకుంటున్న పి వి రమణ

పివి రమణ

- స్వగ్రామం తిరుమలాపురంకి కీర్తి ప్రతిష్టలు

తాడిమర్రి ఆగస్టు 7 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ గా తిరుమలాపురం (మోదుగుల కుంట) గ్రామానికి చెందిన పెనికిలపాటి వెంకటరమణ నియమితులయ్యారు. లక్ష్మన్న, నారాయణమ్మ,లకు నాల్గవ సంతానంగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వెంకటరమణ 1 తరగతి నుండి 5 వతరగతి వరకు మోదుగులకుంట గ్రామంలో చదువుకున్నారు. 6 నుంచి 10 వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి ఎం ఎస్ సి ఉస్మానియా యూనివర్సిటీ లో, బి ఎస్ సి ఎస్వి యూనివర్సిటీలో, తర్వాత 1998 సంవత్సరంలో గ్రూప్ వన్ లో ఉత్తీర్ణత సాధించి మొదట ఉద్యోగ బాధ్యతలు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ గా 1999నుండి 2003వరకు కృష్ణా జిల్లాలో విధులు నిర్వహించారు. 2003 నుండి 2008 వరకు విశాఖపట్నంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన ఆయన2008 నుండి 2009 వరకు హైదరాబాదులో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ గా పనిచేశారు. 2009 నుండి 2013 వరకు రీజనల్ ఫైర్ ఆఫీసర్గా హైదరాబాద్ సౌత్ రీజియన్ లో విధులు నిర్వహించి పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 2013 నుండి 2016 వరకు హైదరాబాద్ జిహెచ్ఎంసి లో అడిషనల్ డైరెక్టర్ గా నియమించింది. 2016 నుండి 2020 వరకు ఆంధ్రప్రదేశ్ ఫైర్ అడిషనల్ డైరెక్టర్గా పదోన్నతి పొందారు. 2020 నుండి 2025 ఆగస్టు వరకు విజయవాడలో డైరెక్టర్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో విధులను నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక విపత్తుల డైరెక్టర్గా రాష్ట్రస్థాయిలో పదవిని పొందడంతో ఆయన స్వగ్రస్తులైన తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. స్వగ్రామంలో స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. కృషి పట్టుదల క్రమశిక్షణతో అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలో గొప్ప పదవిని పొందిన పెనికిలపాటి వెంకటరమణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మండల ప్రజలు ఆకాంక్షించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

- టన్నెజి వాహనాల మళ్లింపుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

బైపాస్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంటక ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి-మదనపల్లి రహదారిలోని పివిఆర్ ఫంక్షహాల్ నుంచి హిందూపురం రోడ్డుకు వెళ్లే బైపాస్‌రోడ్డు పనులు పూర్తి కావడంతో కూటమి నేతలతో కలిసి ఎమ్మెలే్య పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ముందుగా నియోజకవర్గ ప్రజలకు, చేనేత వర్గానికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడమే కాక చేనేతలకు గుదిబండగా మారిన జిఎస్‌టి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కరించడం హర్షించ దగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి మేరకు అమలు చేస్తున్నారన్నారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకు కూడా శ్రీకారం చుట్టామన్నారు. కదిరి పట్టణంలో ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రమాదాల నివారించాలన్నఉద్దేశ్యంతో పెద్ద వాహనాలను బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఇటీవల మున్సిపల్‌కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రయోగాత్మకంగా కాలేజ్ సర్కిల్, రాయలసీమ సర్కిల్, కోనేరు సర్కిల్ మీదుగా వెళ్లే వాహనాలను దారి మళ్లించడం జరిగిందన్నారు. ఇదే సమయంలోనే ఆర్టిసి బస్సులు పట్టణంలో వెళ్తే భాగుంటుందని, కొంతమంది తమ దృష్టికి తీసుకొచ్చారని, పట్టణ ప్రజలు కూడా గొప్ప మనస్థత్వంతో అర్థం చేసుకుని పెద్ద వాహనాలు బైపాస్ రోడ్డుమీద వెళ్లడం వల్ల ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. పర్యవరణం కూడా దెబ్బతినదని, ప్రమాదాలు పూర్తి స్థాయిలో తగ్గుముఖం పడుతాయన్నారు. టన్నెజి వాహనాలు దారి మళ్లించే ప్రయత్నంలో ప్రజలకు కొంత ఇబ్బంది ఉంటుందని, అయినప్పటికీ అర్థం చేసుకోవాలన్నారు. పట్టణంలో ఆర్టిసి బస్సులు వెళ్లడం వల్ల ప్రయాణికులు ఎక్కడ పడితే అక్కడ బస్సులు ఆపి ఎక్కడం వల్ల పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరు బస్‌స్టాండ్‌కు వెళ్లేలా అలవాటు చేసుకోవాలని, ప్రజలకు మంచి చేయాలన్నది తమ తపన తప్ప ఎవరినీ ఇబ్బంది పెఎట్టాలన్నది కాదన్నారు. ఆర్టిసి బస్సులు పట్టణంలోకి రాకపోతే ఆటో చార్జీలు భారం అవుతాయని, అనేటువంటి ఆలోచన చేయకుండా పర్యవరణ పరిరక్షణ కోసం ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలకు ఆయన సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరలోనే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి ఆలయం నిధుల నుంచి మూడు ఎలక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని, అక్కడ ఏవైనా సమస్యలు ఉంటే ఇతర మార్గంలో నిధులను అన్వేషించి బస్సులను తీసుకొచ్చి పట్టణంలో ప్రయాణికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, టిడిపిరాష్ట్ర కార్యనిర్వహక కార్యదర ఇశ పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు బావుద్దీన్, రాజశేఖర్‌బాబు, కౌన్సిలర్లు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం..!

- ధర్మవరం చేనేతకు మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్.. ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్
- భారత సంస్కృతికి ప్రతీకగా చేనేత రంగం: కలెక్టర్ టి.ఎస్. చేతన్
- అర్హులకు నేతన్న నేస్తం కింద రూ.25 వేలు సాయం
- నేతన్నలకు బాసటగా ముఖ్యమంత్రి చంద్రబాబు: పరిటాల శ్రీరామ్
- చేనేత కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తున్న కూటమి ప్రభుత్వం చిలకం మధుసూదన్ రెడ్డి

చేనేత విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి

జ్ఞాపికను అందిస్తున్న మంత్రి

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం,రూరల్ ఆగస్టు 07,ప్రభాతవార్త

వారసత్వ సంపదగా నిలిచిన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ...చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి, మన ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి గొప్ప రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చేనేత రంగాన్ని కేంద్ర స్థాయిలో గుర్తించి, 2015, ఆగష్టు 7వ తేదీన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఈ రోజు 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు వంటి పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వివరించారు. చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హులైన చేనేత కుటుంబానికి నేరుగా రూ.25,000లు చెల్లిస్తుందని చెప్పారు. అలాగే జీఎస్టీ భారం నుంచి చేనేతలను విముక్తం చేయాలని నిర్ణయించి, 5 జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. రా మెటీరియల్ సప్లై స్కీమ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో రూ.164 కోట్లు చెల్లించగా, అందులో రూ.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించినట్టు వెల్లడించారు. అలాగే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ క్రమంలో మార్కెట్ యార్డులో 10 ఎకరాల స్థలాన్ని గుర్తించి, త్వరలో భూమిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ధర్మవరం పట్టణంలో నీటి సమస్యలు, అధిక లోడ్ సమస్యలపై చర్యలు తీసుకుంటూ, విద్యుత్ శాఖతో సంప్రదించి ప్రత్యేకంగా డిపిఆర్ సిద్ధం చేశారని.. రూ110 కోట్ల వ్యయంతో కొత్త విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి పొందే దిశగా కృషి జరుగుతోందన్నారు. ఇది పూర్తయితే ధర్మవరంలో మగ్గాలకు ఎటువంటి విద్యుత్ లోపం ఉండదన్నారు.వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ధర్మవరం చేనేతకు లభించిన కేంద్ర ప్రభుత్వం అవార్డు మన జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధర్మవరం చేనేతను మరింత స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండబోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... చేనేత కేవలం జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిబింబించే ప్రతీక లాంటి వృత్తి అని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తు దేశంలోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19 భాగస్వామ్యం కలిగియున్నది. ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్‌లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్, ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పులను అంగీకరించి, తరం నుండి తరం వరకు నైపుణ్యాన్ని కొనసాగించడమే కాకుండా, ఆదాయాన్ని పెంపొందించే దిశగా చేనేత కుటుంబాలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్మవరం చేనేతకు జాతీయస్థాయిలో గుర్తింపు గుర్తింపునిచ్చి చేనేతను ప్రపంచ స్థాయికి తీసుకుపోయాడు అన్నారు. ఇది జిల్లాలోని ప్రతి చేనేత కార్మికునికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు.జిల్లాలోని చేనేత కుటుంబాలకు అవసరమైన మద్దతును అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఉత్పత్తుల నాణ్యత, మార్కెటింగ్ సామర్థం, ఆధునికీకరణ, శిక్షణ వంటి అంశాల్లో అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంబంధిత శాఖలను సమన్వయం చేస్తామని కలెక్టర్ తెలిపారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా "చేనేత డిజైనింగ్" నందు జాతీయ అవార్డ్ అందుకున్న జిల్లా చేనేత డిజైనర్ జే.నాగరాజు ను మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్..లు అభినందించారు.ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం కింద త్వరలో రూ.25 వేలు సాయం అందనుంది. ఇది ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమన్నారు. మగ్గం ఉన్న ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం తీసుకుంది. విద్యుత్ శాఖ అధికారులు నెల రోజులలోపు ఖచ్చితంగా బిల్లులు పంపేలా చూడాలి, ఆలస్యం అయితే బిల్లుల్లో తప్పులు వచ్చి చేనేతలకు నష్టం వాటిల్లుతుంది. అని పేర్కొన్నారు. ప్రస్తుతం 10 వేల మంది అర్హులుగా జోలి శాఖ ప్రభుత్వ అధికారులుగుర్తించార న్నారు. చేనేత కుటుంబాల సమస్యలు వినేందుకు మా బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, కూటమిప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే పనిలో ఉందన్నారు. జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ - చేనేత కార్మికులకు కష్టం నేర్పించాల్సిన పని లేదు.. కానీ వారి కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలి. ఇప్పుడున్న ప్రభుత్వం చేనేత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోంది. పాత కాలపు 24 వేల ఇన్సాల్‌మెంట్ విధానం అవసరం లేదు. ఈసారి నేరుగా రూ.25 వేలు అందించాలన్నదే మా పట్టుదల. అని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధుల మంజూరుతో పాటు చేనేత పునరుజ్జీవానికి కావాల్సిన అన్ని చర్యలూ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులైన కాంతమ్మ, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామకృష్ణ తదితరులను ఘనంగా వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్న బాబు, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జయ శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిశే సుధాకర్, కాటమయ్య, జింక చంద్ర, జింక రామాంజనేయులు, రాఘవ, ఓబులేసు, పోతుకుంట రాజు, చేనేత ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రంలోనే పుట్టపర్తి నియోజవర్గాన్ని నెంబర్ I గా తీర్చిదిద్దుతాం

- సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో పుట్టపర్తిలో నిఘా కెమెరాలు ఏర్పాటు - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఆర్జే రత్నాకర్, జెసి తదితరులు, చెక్కును అందజేస్తున్న జాయా లుకాస్ ప్రతినిధులు

పుట్టపర్తి టౌన్,ఆగస్టు 07, ప్రభాతవార్త

ప్రజల మానసిక ఉల్లాసానికి ప్రశాంతతకు పార్కులు ఎంతో దోహదపడతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని చిత్రావతి చెక్ డ్యాం పరివాహక సమీపంలో జాయ్ లూకాస్ జువెలరీ కంపెనీ సహకారంతో కోటి 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే పార్కు నిర్మాణానికి గురువారం సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి రూ కోటి 20 లక్షలతో పుడా పార్కుల అభివృద్ధికి ముందుకు వచ్చి భాగస్వాములు కావడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఆ సంస్థ చైర్మన్ జాయ్ ,మరియు ఆ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నిర్మాణ పనులను రెండు మాసాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నవంబర్ మాసంలో జరిగే సత్య సాయిబాబా 100వ జయంతోఉత్సవాలకు సత్య సాయి ట్రస్టు సహకారంతో ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ ప్రత్యేక కృషితో పుట్టపర్తి పోలీసులకు త్వరలో రూ.1కోటి 10 లక్షల వ్యయంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు సత్య సాయి ట్రస్టు ముందుకు వచ్చినట్లు మాజీమంత్రి పల్లె వెల్లడించారు. సత్యసాయి ట్రస్టు సభ్యులకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున మరియు కూటమి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులకు,మరియు సెంటర్ సభ్యులు ఆర్జే రత్నాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ ,పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు నాగయ్య ,జమునా భాయ్ ,కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ,గంగాధర్ నాయుడు, పిసి గంగన్న మహమ్మద్ రఫీ,సురేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

చేనేత మేలు చంద్రబాబుతోనే

- చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్ నారా లోకేష్
- నేతన్నలకు కూటమి ప్రభుత్వం వరాల జల్లు
- ఏపీ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు

మాట్లాడుతున్న ఏపీ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో

11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలో కలెక్టర్ కార్యాలయం నుండి ఆప్కో ఆఫీసు వరకు నేతన్నలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు హాజరై మాట్లాడుతూ.. చేనేతల అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌తోనే సాధ్యమని అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం నేతన్నల బాగు కొరకు వరాల జల్లులను కురిపించిందని హర్షం వ్యక్తం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెన్నై నగరంలో 2015న ప్రకటించడం జరిగిందన్నారు. చేనేతలు ఈరోజు పండుగలా నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేనేత మగ్గాలు నేస్తున్నటువంటి నేతన్నలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును ప్రకటించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యుత్ భారాన్ని తగ్గించి నేతన్నలకు ఉపశమనం కూటమి ప్రభుత్వం కల్పించిందని కొనియాడారు. అలాగే నేతన్నలు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులపై జిఎస్టి భారాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, ట్రిఫ్ట్ ఫండ్ కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించడంతో చేనేతల ముఖాలలో వెలుగులు నింపాయని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో రూ.25వేల నేతన్నలకు అందివ్వడం జరుగుతుందని వార్త వినగానే రాష్ట్రంలో ఉన్న చేనేతలు క

శనివారం సీతారాముల కల్యాణం

హిందూపురం ఆగస్టు 07 ప్రభాతవార్త

పట్టణంలోని దండు రోడ్డులో వెలసిన శ్రీ భైలాంజనేయ స్వామి ఆలయం నందు శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా ఈనెల ఏడవ తేది శనివారం ఆలయంలో ఉదయం 10:30కు శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగే కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హిందూపురం పట్టణం పరిసర ప్రాంతాల భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కళ్యాణోత్సవంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి దుర్మార్గం

హిందూపురం టౌన్ ఆగస్టు 07 ప్రభాతవార్త

జ్యోతిరావు పూలే విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై తెలుగుదేశం పార్టీకి చెందిన వారు చేసిన దాడి దుర్మార్గమైన చర్యని ఖండిస్తూ గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కురుబ విభాగం అధ్యక్షుడు రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు హిందూపురం పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని తెలుగుదేశం పార్టీ చేస్తున్న అరాచక పాలనను రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

కంబదూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

తల్లిపాల సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలను సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించి సిడిపిఓ పద్మావతి మాట్లాడారు పుట్టిన బిడ్డకు మురిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో తల్లి పాలు సెంటర్‌ను ఆమెప్రారంభించారు. హర్‌ఘర్ తిరంగా ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి త్రివర్ణ ప్రతాకాన్ని చేత పట్టుకుని ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, భారతి ,సుశీలమ్మ, ఓబులమ్మ అంగన్వాడి టీచర్లు తదితర ఎస్సీ డీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత రామ్మోహన్ చౌదరి

కంబదూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త



నామకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం పరిధిలోని ములకనూరు గ్రామంలో గురువారం ఎస్సీ ,ఎస్టీ జేఏసీ మండలాధ్యక్షుడు దాబా రమేష్ పుత్రిక నామకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి చిన్నారి నీ ఆశీర్వదించారు. అనంతరం చర్చి ఫాదర్లు చిన్నారికి నిత్య గ్రేస్ అనే పేరును నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవిందు, మాజీ సర్పంచ్ వెంకటేశులు, సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్, ఎస్సీఎస్టీచేసి మండలఉపాధ్యక్షుడు నాగరాజు, హనుమంత రాయుడు,ప్రేమ్‌కుమార్, చర్చ్ సంఘస్థులు, కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

మూతబడిన హాస్టల్ భవనాలను పరిశీలించిన సోషల్ వెల్ఫేర్ డీడీ

గ్రామస్తులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో పర్యటించిన సోషల్ వెల్ఫేర్ డిడీ ఖుష్బు కొఠారి

కంబదూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

హాస్టల్ భవనాలను పరిశీలిస్తున్న సోషల్ వెల్ఫేర్ డిడీ ఖుష్బు కొఠారి

కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మూతపడిన బాలుర సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను గురువారం అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బు కొఠారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిమ్మాపురం గ్రామంలో మూతబడిన హాస్టలను తిరిగి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చి పునరుద్ధరింప చేయాలని గత కొద్దిరోజులక్రితం గ్రామస్తులు కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు మూతబడిన హాస్టల్ భవనాలను సోషల్ వెల్ఫేర్ డిడి పరిశీలించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. గతంలో విద్యార్థుల చదువుల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల చైర్మన్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన నివేదికను రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరుపయోగం లో ఉన్న భవనాలను వినియోగం లోకి తేవడానికి కృషి చేస్తామని అన్నారు. ఆమె వెంట ఏ ఎస్ డబ్ల్యూ రామ్మోహన్, కంబదూరు హాస్టల్ వార్డెన్ నాగరాజు ,ఆ గ్రామ టీడీపీ అధ్యక్షుడు శ్రీకాంత్ చౌదరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ వీరాంజనేయులు ఉన్నారు.

గుత్తి సబ్ రిజిస్ట్రార్ మృతి

గుత్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త

◄ మహబూబ్‌అలీ (ఫైల్‌ఫోటో)

గుత్తి పట్టణంలోని రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్ మహబూబ్‌అలీ (52) మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. కర్నూల్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు తమ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

వేతనాలు చెల్లించకపోతే సమ్మెబాట

డి.హిరెహాళ్ ఆగస్టు 7 ప్రభాతవార్త

సమ్మెబాటకు తహసిల్దారుకు వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

పట్టణం తమకు వేతనాలు చెల్లించకపోతే సమ్మెబాట పడతామని శ్రీ సత్యసాయి తాగునీటి పథకం సరఫరా కార్మికులు తహసిల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం అందించారు. గురువారం డి. హిరెహాళ్ మండలండిసెలపల్లి వద్ద నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు సిపిఎం మండల కార్యదర్శి ఎం మల్లికార్జున తో కలిసి తహసిల్దార్, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, పాలనాధికారి బలరాంరావు, వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఈనెల 10వ తేదీలోగా తమకు జీవితాలు చెల్లించకపోతే ఈనెల 11 నుండి సమ్మె చేపడతామని వారు వింత పత్రంలో పేర్కొన్నారు. పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేనంత వల్లే సమయపాట పడుతున్నామని వారు అధికారులకు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ విడుదల చేసి తమకు వేతనాలు చెల్లించే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకము కార్మికులు.గోపినాయక్, ఈశ్వర్ స్వామి, సురేష్, నాగేంద్రరెడ్డి, చిదానంద, ఎర్రిస్వామిరెడ్డి, కార్తీక్, నాగరాజు, ఎర్రిస్వామి, మురళిరెడ్డి, సిద్దారెడ్డి, గోవింద పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి సామాజిక భద్రత పాటించాలి బిఎం

డి.హిరెహాళ్ ఆగస్టు 7 ప్రభాతవార్త

మెగా జన సురక్ష సంతృప్తి అవేర్నెస్ క్యాంప్‌లో బిఎం శ్రీనివాసులు

జీవన ప్రయాణంలో ప్రతివ్యక్తి సామాజిక భద్రత ఆవశ్యకతను తెలుసుకొని తమ జీవితానికి అవసరమైన భద్రతా పథకాలను పొందాలని మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీనివాసులు సూచించారు. గురువారం డి.హిరెహాళ్ మండలం దొడగట్ట, కళ్యం, మురడి గ్రామంలో ఆయన అగ్రికల్చర్ మేనేజర్ లాలుస్వామి తో కలిసి మెగా జన సురక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించి సామాజిక భద్రత పథకాలపై రైతును చైతన్యపరిచారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 20 రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 436 ప్రతి సంవత్సరం చెల్లించి భీమా సదుపాయాన్ని పొందాలని తెలిపారు. అగ్రికల్చర్ మేనేజర్ మాట్లాడుతూ అన్నదాతలు అటల్ పెన్షన్ యోజన, అగ్రికల్చర్ లోన్, ముద్ర లోన్, డిజిటల్ లావాదేవీలు గురించి. సైబర్ క్రైమ్ గురించి అప్రమత్తంగా ఉండాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మురిపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది

డి. హిరెహాళ్ ఆగస్టు 7 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్

తల్లి మురిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి దోహద పడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా రాణి తెలిపారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త భాగ్యవతిభాయి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవ కార్యక్రమంలో ఆమె యునాని వైద్యాధికారిణి సాజిదున్నిస, మహిళా పోలీస్ శ్వేతలతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తేది. 18/25 రోజున తల్లి పాట వారోత్సవాలు 5వ అం కేంద్రం ది. హహాత లో నిర్వసందర్భంగ హించుట జరిగినది. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రసవం అయినగంటలోపే వచ్చే ముర్రుపాలు బిడ్డకు పట్టియాలని, 6 నెలలు నిండే వరకు బిడ్డరు కేవలం తల్ల పాలు పట్టించలని ఆమె తల్లులకు సూచించారు. బాలింతలు నీళ్ళు బాగా తాగాలని పొట్టికాడం తీసుకోవాలని, బిడ్డలు ఏడ్చిన ప్రసారి తల్లి పాలు పట్టించాలని, 6 నెలలు నిండిన బిడ్డకు అనుబంధ ఆహారం అందిస్తూ తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్తక్రమంలో గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు రూప, జయమ్మ, ఝాన్సీ పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త

డ్రగ్స్ నిర్మూలన పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనమాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలను వాడడం వల్ల అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని తెలియజేశారు. డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు అక్రమ రవాణం చేయడం నేరమని అన్నారు. మత్తు పదార్థాలతో యువత విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య మాట్లాడుతూ రక్త నిర్మూలనకు యువత కృషి చేయాలని కోరారు. అనంతరం బ్రష్ నిర్మూలన పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ పీవో శ్రీధర్ , కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు

లేపాక్షి, ఆగస్టు 7 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో నోబెల్ బహుమతి గ్రహీత విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన పుస్తకాలను గ్రంథాలయంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మంజునాథ్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలే మొదటి టీకా

ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి, జెసి అభిషేక్ కుమార్

పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలే సంపూర్ణ ఆరోగ్యానికి మొదటి టీకా అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పుట్టపర్తిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి, ఆర్డిఓ సువర్ణ తో కలసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇచ్చినప్పుడే ఆ బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు దరి చేరవని ,అందుకే ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలే మొదటి టీకా గా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంచి వసతులు కలిగి ఉండి ఎంతో అనుభవం కలిగిన ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉన్నారని మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో మంచి వైద్యం కూడా అందుతోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ప్రసవ సమయంలో బిడ్డ, తల్లి ఆరోగ్యం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, ఐసిడిఎస్ అంగన్వాడి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నిద్రావస్థలో విద్యుత్ అధికారులు

కనేకల్లు ఆగస్టు 07 ప్రభాతవార్త

మిద్దెలకు ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను చూపుతున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రంలోని చేపల కాలనీలో సిపిఐ పార్టీ బృందం ప్రజా సమస్యల పై గురువారం పరిశీలన చేయగా చేపల కాలనీలో ఇంటికి సరఫరా చేసే విద్యుత్ లైన్లు ఇంటి మిద్దెలను తాకుతూ ఉన్నాయి . మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్ మాట్లాడుతూ ఈ సమస్య గురించి స్థానికులను అడగగా కాలనీవాసులు ఈ విద్యుత్ లైన్ వలన ఇంటి మిద్దె పైకి ఎక్కడానికి భయంగా ఉందని వర్షం వచ్చినప్పుడు మిద్దె ఎక్కి గావాచులు ముచ్చాలన్న బట్టలు ఆరేసుకోవాలన్న భయంగా ఉందని చిన్న పిల్లలు ఆడుకుంటూ పైకెక్కినప్పుడు విద్యుత్ వైర్లను తాకి ఎక్కడ ప్రాణ హాని జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు స్థానికులు దీని గురించి విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు అర్జీలు సమర్పించిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు .గాలిలో దీపం లాగా మా ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు కావున విద్యుత్ అధికారులు చేపల కాలనీ ఊరి బయట ఉన్నందున గాలులు బలంగా వీస్తాయి దీని వలన వైర్లు తెగిపోవచ్చు మరియు వర్షాకాలం దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన ఆ విద్యుత్ లైను మరమ్మత్తు చేయవలసిందిగా అలాగే పట్టణంలో విద్యుత్ వైర్లు కూడా షార్ట్ సర్క్యూట్ వల్ల తెగిపోతున్నాయని వీటిని కూడా సరి చేయాలని సిపిఐ పార్టీగా హెచ్చరిస్తున్నాము అన్నారు.అలా చేయని యెడల విద్యుత్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన చేస్తాం ఇందులో పాల్గొన్న వారు పట్టణ సహాయ కార్యదర్శి జిఎం భాషా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్ ఖలీల్ సాబ్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకై... తెలుగు తమ్ముళ్ల స్పెషల్ గ్రీవెన్స్

-మండలంలో 746 మందికి రాని అన్నదాత సుఖీభవ

-నిర్వహించిన సోషల్ గ్రీవెన్స్‌లో...200 మందికి పైగా రైతుల సమస్యలు పరిష్కారం

-మండలకన్వీనర్ బాలకృష్ణచౌదరి, ఎంపిడిఓ నరేంద్ర, ఏఓ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్

సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల పెట్టుబడి సాగు కోసం రైతులకు కేంద్ర ప్రభుత్వం 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. అయితే కొంతమంది రైతుల ఖాతాల్లోకి వివిధ కారణాల వల్ల నగదు జమ కాలేదన్న సమాచారం మేరకు మంత్రి సవితమ్మ ఆదేశాలతో గురువారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి,

రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న నాయకులు, అధికారులు

ఎంపిడిఓ నరేంద్రకుమార్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్‌తో పాటు మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నరేష్, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, బెల్లాలచెరువు చంద్ర, జనసేన మండల కన్వీనర్ సంతోష్‌కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, దేవరకొండ ఉమాశంకర్ తదితరుల నేతృత్వంలో రైతులతో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు మాట్లాడుతూ ప్రధానంగా అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాల్లో కొందరికి నగదు జమ కాకపోవడానికి ప్రధాన కారణం భూ సర్వే, కొందరికి పన్ బి ప్రాబ్లం ఇలా అనేక కారణాలు వున్నాయని వాటి పరిష్కారం కోసం ప్రతి సచివాలయ పరిధిలో ఒక రెవెన్యూ అధికారి, ఒక వ్యవసాయ శాఖ అధికారి, ఒక గృహ నిర్మాణ శాఖ అధికారి బృందంగా ఏర్పడి ఆ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో దాదాపు 200 మందికి పైగా రైతులు పాల్గొని సమస్య పరిష్కారం కోసం అధికారులకు పలు రికార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు, మాజీ సర్పంచు రవినాయక్, కురుబ మల్లికార్జున, కమ్మవారిపల్లి శేఖర్, వడ్డే అమర్, మామిడికాయల హరి, మహేంద్ర, సీనప్పల్లి రవిమోహన్, బండా మహేష్, గంగంపల్లి రుద్రప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలు ప్రారంభం

కొత్తచెరువు ఆగస్టు 7 ప్రభాతవార్త.

జాతీయస్థాయిలో(NCERT) ఎనీఈఆర్టీఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురంలో చదువుతున్న విద్యార్థులకు బుక్కపట్నం డైట్ ద్వారా కళా ఉత్సవ్ 2025 పోటీలు జిల్లా స్థాయిలో ప్రారంభించ బడతాయని డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఒప్రకటనలోతెలిపారు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడంలో భాగము ఈపోటీలుఅన్నారు. ఈనెల 31తేదిలోపు జిల్లా స్థాయి పోటీలు పూర్తి చేసి , రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడును.తొమ్మిదవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న అన్ని ప్రభుత్వ సహాయ ప్రభుత్వ , ప్రవేట్ కెవిఎస్, ఎన్‌విఎస్, ఈఎంఆర్ఎస్ చెందిన పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు ఈ కళా ఉత్సవ పోటీలుల లో స్వర సంగీతం ,వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, విజువల్ ఆర్ట్స్, సంప్రదాయ కథ చెప్పడం తదితర మొత్తం 12 విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి ప్రతి ప్రదర్శనకు 4 నుంచి 8 నిమిషాలు సమయం కేటాయించ బడినది .జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన అభ్యర్థులు అక్టోబర్ 31 తేది లోపు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడును అన్నారు.

లక్ష్మినరసింహస్వామి ఆలయ వేలాల్లో స్వల్పంగా పెరిగిన ఆదాయం..!

-తలనీలాలు, సప్లయర్స్ సామాగ్రి, బియ్యం బేడల వేలం వాయిదా

వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

వేలంలో పాల్గొన్న పాటదారులు

వండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళం లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన వివిధ వేలాల్లో ఆలయానికి గత ఏడాది కంటే 3.21 లక్షల రూపాయలు ఆదాయం పెరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో పెద్దపప్పురు అశ్వర్థనారాయణస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.వి.సుబ్రమణ్యం పర్యవేక్షణలో వేలాలు జరుగగా టెంకాయలు విక్రయించుకొను హక్కు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను హక్కుతోపాటు ఇదివరకే ప్రోగు చేసిన దాదాపు 20 కేజీల తలనీలాలు విక్రయం వేలాలు ఖరారుకాగా తలనీలాల ప్రోగు చేసుకునే హక్కు, సప్లయర్స్ సామాగ్రి బాడుగకు ఇచ్చుకొనే హక్కు, కలగలపు బియ్యం బేడల విక్రయం వేలాలు సరైన పాటరాక వాయిదా పడ్డాయి. టెంకాయలు విక్రయించుకునే హక్కు వేలంలో 8 మంది పాల్గొనగా ప్రొద్దుటూరుకు చెందిన టి.ప్రసాద్ 24,80,000 రూపాయలు వేలం దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలం 23,65,000 రూపాయలకు ఖరారై ఉండగా గతంతో పోల్చితే 1,15,000 రూపాయలు ఆదాయం పెరిగింది. కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు వేలంలో నలుగురు పాల్గొనగా చిన్నముష్టూరుకు చెందిన చెన్నమల్లి 6,85,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలం 5,70,000 రూపాయలకు ఖరారై ఉండగా గతంతో పోల్చితే 1,15,000 రూపాయలు ఆదాయం పెరిగింది. ఇదివరకే ప్రోగు చేసిన దాదాపు 20 కేజీల తలనీలాల విక్రయానికి నిర్వహించిన వేలంలో ఐదుగురు పాల్గొనగా పామిడికు చెందిన ఓబులేష్ 91,000 రూపాయలకు కొనగోలు చేశారు. తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు నిర్వహించిన వేలంలో నలుగురు పాల్గొనగా 11,00,000 రూపాయల వద్ద వేలం ఆగిపోయింది. గత ఏడాది ఈ వేలం 27,00,000 లక్షలకు ఖరారై ఉండటం విశేషం. సప్లయర్స్ సామాగ్రి బాడుగకు ఇచ్చుకునే హక్కుకై నిర్వహించిన వేలంలో నలుగురు పాల్గొనగా 2,30,000 రూపాయలవద్ద వేలం ఆగిపోయింది. గత ఏడాది ఈ వేలం 5,40,000 రూపాయలకు ఖరారై ఉండగా ఆపై రద్దు అయింది. కలగలపు బియ్యం బేడలు అమ్ముకొను హక్కుకు జరిగిన వేలంలో నలుగురు పాల్గొనగా కేజీ 18 రూపాయలవద్ద వేలం ఆగిపోయింది. గత ఏడాది కేజీ 33.50 రూపాయలకు వేలంఖరారై ఉండగా పాటదారులు ముందుకు రాకపోవడంతో విక్రయం జరుగలేదని తెలిసింది. వాయిదా వేసిన వేలాన్ని తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్ యక్రమంలో కోనాపురం మాజీ సర్పంచ్ పి.వెంకటేశులు, షేక

అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్ కు అంత్యక్రియలు

- ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ - ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు అంత్యక్రియల కోసం మృతుడి కుటుంబానికి లక్ష ఆర్థిక సాయం

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 7 ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతదేహానికి గురువారం అనంతపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిన్న ఇతను అనంతపురంలో చనిపోయాడు. ఈ మృతదేహాన్ని స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని ఆయన నివాసంలో సందర్శ నార్థం ఉంచారు. గురువారం స్థానిక ఆరవ రోడ్డులోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ రమేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరు పున ఎస్పీ ఒక లక్ష రూపాయలు మృతుడి భార్య రామలక్ష్మికి అందజే యించారు. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, ఎస్సై లోకేష్, కంబదూరు ఏఎస్సై ఓబుళపతి, జిల్లా పోలీసు అధికారుల సం ఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, లక్ష్మినారా యణ, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, బ్యాచిమేట్లు, కంబదూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న పోలీసులు

బీపీ మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల రూపకర్త బిపి మండల్ విగ్రహాల ఏర్పాటు చేయాలని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ.. బీసీలకు 27 రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అభినవ అంబేద్కర్ బిపి మండల్ ఆగస్టు7న మండల్ కమిషన్ నివేదికను సమర్పించారు. ఆగస్టు 7వ తారీఖున మండల కమిషన్ డే గుర్తించబడ్డ ఈ తారీఖున ఆ మహనీయునికి నివాళులు అర్పించి అలాగే బీసీలకు కమిషన్‌లో ఉన్నటువంటి ప్రతి ప్రాధమికను పూర్తిస్థాయిలో అమలుచేసి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రిజర్వేషన్లు ఏర్పాటు అయిన ప్పటి నుంచి అప్పటి నుంచి ఇప్పటివరకు 25శాతం రిజర్వేషన్ మాత్రమే అమలు అవుతున్నాయని బీసీల జనాభా ప్రకారం 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి మండలం లోనూ బిపి మండల్ గారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ, ఎస్‌విఎస్‌ఎఫ్ అధ్యక్షులు బీసీ చక్రధర్, ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, బీసీ నాయకులు డీకే రామలింగ పార్థు, శివ, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి సంఘాల నేతలు

ఇంజనీరింగ్ విద్యార్థులకు పెనుబారంగా మారిన కూటమి సర్కార్ నిర్ణయం - అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపుదల నిర్ణయాన్ని తిరిగి వెనక్కి తీసుకొని యధావిధిగా పాత ఫీజులు కొనసాగించాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్ రావుకి ఎబివిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్య దర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ.. ఒక్కసారిగా రూ.10వేల నుంచి 45 వేల రూపాయలకు ఫీజులు పెంచడం సరికాదని, కావున ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కావున ఈ ఫీజులు పెంపుదల నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళ నలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయ కులు యూనివర్సిటీ ఇంచార్జ్ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్, దివాకర్, హితేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విసి సుదర్శన్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎబివిపి నాయకులు

యూజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో యూజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ప్రిన్సిపాల్ పద్మ శ్రీ విడుదల చేశారు. గురువారం ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జి.వి.రమణ, పరీక్ష విభాగ పర్యవేక్షణాధికారి శ్రీరాములు నాయక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పరీక్షల విభాగపతి తిరుమలేష్, వివిధ విభాగాధిపతులు పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. రెండవ సెమిస్టర్‌లో 65.27 శాతం విద్యార్థులు, నాల్గవ సెమిస్టర్‌లో 74.39 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప పరీక్షా విభాగాధిపతులు చంద్రశేఖర్, జి.ఎల్.ఎన్.ప్రసాద్, అధ్యాపకులు కేశాలు, సూగప్ప, బాలాజీనాయక్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీరాములునాయక్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ పద్మశ్రీ తదితరులు

చోరీ కేసు 24 గంటల్లో చేదించిన పోలీసులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చాపల కాలనీలో నివాసముంటున్న పాముల తిమ్మక్క ఇంటిలో 6 తేదీచోరీ జరిగిందని బాధితురాలు తిమ్మక్క, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చోరీలో 3 ,30,000 నగదు, 6 తులాలు బంగారు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని తెలియజేశారు. పాముల తిమ్మక్క అనంతపురంలోని పాతూరు నందు ఆకుకూర వ్యాపారం చేసుకొనుట 6 తేదీన ఉదయం 3,గంటల సమయంలో ఇంటికి తాళాలు వేసి పోయినది. తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలను బీరువా తాళాలు పగలగొట్టి అందులోని 3, 30 ,000వేల రూపాయలు నగదు 6,తులాల బంగారు దొంగలించినట్లు తెలిపారు. అనంతరం, ఫిర్యాదులు అందుకున్న పోలీసులు సీఐ పుల్లయ్య ,ఎస్సై రాంప్రసాద్, పి ఎస్ ఐ కళ్యాణ్ ,వారి సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశులు ఆదేశాల మేరకు క్లూస్ టీమ్స్ ను రప్పించి నేరస్తులను పరిశీలించారు. ఎవరి మీద అయినా అనుమానం ఉందా అని పోలీసులు అడగగా తిమ్మక్క బంధువులైన గాజుల ఇంద్రసేనారెడ్డి, గాజుల శశి కుమార్ రెడ్డి అలియాస్ బద్రి వీరి మీద అనుమానం ఉందని తెలియజేయడంతో పోలీసులు వారిని వైయస్సార్ జంక్షన్, ముసలమ్మ కట్ట వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి చోరీకి గురైన నగదు బంగారు ను స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టుకు హాజరు పరిచారు. చోరీ కేసు చేదించినందుకు జిల్లా ఎస్పీ పోలీసులను అభినందించారు.

మాట్లాడుతున్న డిఎస్పి వెంకటేశు

ప్రమాద బీమా చెల్లింపులో ఆలక్ష్యం.

కారు కంపెనీతో పాటు బీమా సంస్థకు జిల్లా కన్స్యూమర్ ఫోరం మొట్టికాయ పరిహారం చెల్లించాలంటూ ఆదేశం

బళ్లారి, ఆగస్టు7(ప్రభాతవార్త): కారు ప్రమాద కేసుకు సంబంధించి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కారు యజమాని, కారు అమ్మకాల డీలర్ సంస్థ,బీమా సంస్థను విచారించి, తీవ్రంగా మందలించి కారు యజమానికి రూ. 15,000 పరిహారం అందించాలని గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే నగరంలోని పిడబ్ల్యుడి కాంట్రాక్టర్ కె. ఖలీల్ ఉర్ఫా రెహ్మాన్ బళ్లారిలోని కెపిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్ల షోరూం నుండి ఒక కారును కొనుగోలు చేశాడు.నేషనల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ నుండి వాహన పాలసీని తీసుకున్నారు. ఆగస్టు 19, 2023న, రాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనం ప్రమాదానికి గురైంది.కారు యజమాని జరిగిన నష్టానికి రూ. 1,40,000, తాను పడ్డ మానసిక వేదనకు రూ. 25,000 పరిహారం కోరుతూ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కేసును విచారణకు స్వీకరించిన జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ ఎన్. తిప్పేస్వామి, మార్ల శశికళలు ఇరువర్గాల పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించి వాదనలు వినిపించారు. తరువాత, ఈ కేసులో, వాహనం పసుపు రంగు (టూరిస్ట్ వెహికల్) బోర్డు కలిగి ఉన్నందున కొనుగోలు సమయంలో పర్మిట్ పొందడం అవసరమని వాహన డీలర్ కారు కొనుగోలు చేసిన యజమానికి తెలియజేయలేదని తేలింది. దీనితో పాటు, కారు కొనుగోలు చేసిన యజమాని పసుపు బోర్డు పర్మిట్ పొందకుండా 8 నెలల పాటు వాహనాన్ని ఉపయోగించాడు, ఇది చట్ట ఉల్లంఘన మరియు నిర్లక్ష్యం కూడా. ప్రమాదంలో వాహనానికి పసుపు బోర్డు పర్మిట్ లేకపోవడం గురించి పత్రాలను తనిఖీ చేయకుండా బీమా కంపెనీ పాలసీని జారీ చేసింది, ఇది కూడా సేవా నిర్లక్ష్యం కేసు. అందువల్ల, వాహన ప్రమాదానికి పరిహారంగా చెల్లించిన రూ. 1,40,000లో, ఫిర్యాదుదారుడు కారు అమ్మకాల కంపెనీకి రూ. 70,000 చెల్లించాలి. మిగిలిన 70వేలు వాహన డీలర్ స్వయంగా భరించడంతో పాటు, రిపేరు అనంతరం వాహనాన్ని కారు యజమానికి అందజేయాలని, ప్రమాదానికి గురైన కారు యజమానికి నిర్లక్ష్యం వహించినందుకు బీమా కంపెనీ రూ .10,000 హరిహారాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని, ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదు ఖర్చుకు రూ. 5000 చెల్లించాలని ఆదేశించారు.

బుక్కరాయసముద్రంలో హర్ గర్ తిరంగా ర్యాలీ

బుక్కరాయసముద్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో హర్ గర్ తిరంగా ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ పిడి శైలజ, బుక్కరాయసముద్రం ఎంపీపీ దాసరి సునీత హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ పి డి వారి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం సభ్యుల చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అజాధిక అమృత మహోత్సవం కార్యక్రమం ద్వారా భారతదేశంలోని ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం ప్రారంభించారు. దేశ ప్రజలు యువత స్వాతంత్ర సమర యోధులను జాతీయ జెండా ఆవిష్కరిస్తూ పింగళి వెంకయ్య గారి ని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు వారి ఇంటి పైన జాతీయ జెండాను కట్టి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో మన స్వతంత్ర సమరయోధుల గురించి మనకు స్వాతంత్రం రావడానికి శ్రమించిన యోధుల గురించి ప్రము ఖులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఎంపీడీవో సాల్మన్ వెలుగు ఏపీఎం అనిత దేవి సీసీలు మండల సమైక్య సభ్యులు గ్రామ సంఘం సభ్యులు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు పొదరాల రవీంద్ర, మాజీ కన్వీనర్ దండువారిపల్లి ఆదినారాయణ, బుక్కరాయసముద్రం పంచాయతీ సెక్రెటరీ పెద్ద శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వినాయకుల విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి డీఎస్పీ వెంకటేశులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదిన సందర్భంగా వినాయకుల ఏర్పా టుకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని అనంతపు రం రూరల్ డిఎస్పి వెంకటేశులు తెలియజేశారు. గురువారం బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదిన సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం డీజే లకు అనుమతి లేదని తెలియజేశారు. వినాయకులు విగ్రహాలను ఏర్పాటు చేసే భక్తులు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పుల్లయ్య, ఎస్సై రాంప్రసాద్, పి ఎస్ ఐ కళ్యాణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డి.ఎస్.పి వెంకటేశులు

ముగిసిన కేజీబీవీ టీచర్ల శిక్షణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

బుక్కరాయ సముద్రం శ్రీ భారతి బీఈడీ కళాశాలలో ఈనెల 3 నుండి 7వ తేదీ వరకు 9 జిల్లాల కేజీబీవీ హిందీ, ఉర్దూ టీచర్లకు రెసిడెన్షియల్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ గురు వారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు హాజరై మాట్లాడుతూ..శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను బాగా అర్థం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని కోరారు. జీసీడీఓ కవిత మాట్లాడుతూ.. ఈ శిక్షణలో అనంతపురం, శ్రీ సత్యసాయి, నెల్లూరు, కడప, కర్నూలు నంద్యాల, అన్న మయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కేజీబీవీలలో పనిచేస్తున్న 192 మంది హిందీ, ఉర్దూ టీచర్లు హాజరయ్యారన్నారు. అలాగే ఆర్పీలకు సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. అనంతరం అందరి ఆధ్వర్యంలో డీఈఓను సన్మానించారు.

మాట్లాడుతున్న డిఇఓ ఎం.ప్రసాద్‌బాబు

కానిస్టేబుల్‌గా ఎన్నికైన అభ్యర్థిని సన్మానం చేసిన ఎస్ఐ లక్ష్మణరావు

ఆత్మకూరు ఆగష్టు 7 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో ఆత్మకూరుకు చెందిన కుమార్‌రెడ్డి కానిస్టేబుల్‌గా ఎన్నిక కావడం జరిగింది.గురువారం స్థానిక ఎస్ఐ లక్ష్మణ రావు కొత్తగా కానిస్టేబుల్‌గా ఎన్నికైన కుమార్‌రెడ్డిని స్థానిక పోలీసుస్టేషన్లలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలనే సంకల్పం కల్గివుండాలని, పోటీ పరీక్షలకు శిక్షణ పొంది ఉన్నత ఉద్యోగాలు సాధించాలని యువతకు పిలుపునిచ్చారు.కొత్తగా కానిస్టేబుల్‌గా కుమార్‌రెడ్డి ఇంకా ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలన్నారు.అనంతరం పోలీసు సిబ్బంది కుమార్‌రెడ్డిని సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ సాయికుమార్,స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా కానిస్టేబుల్‌గా ఎన్నికైన కుమార్‌రెడిని సత్కరిస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు,సిబ్బంది

మహిళా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు

కూడేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని కూడేరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆర్డిటి మహిళా సంఘాల గ్రూపులు, దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..పేద ప్రజల కల్పతరువు, చీకటిలో నుండి పేద ప్రజలను వెలుతు రులోకి బయటికి తెచ్చిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)ను కాపాడు కోవడమే మన అందరి లక్ష్యం కావాలని ఆర్డిటి పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి అన్నారు. కూడేరు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాల యంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆర్డిటీని కాపాడుకుందాం, కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయాలంటూ ప్రధాన రహదారిపై ఆం దోళ న కార్యక్రమాన్ని చేపట్టి ర్యాలీగా బయలుదేరి, స్థానిక మండల తహ సీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, డిప్యూటి తాహశీల్దార్ ఉదయ్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

అనంతరం నాయకులు ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న, లత్తవరం చంద్రశేఖర్, కరుట్లపల్లి రమణ, జయపురం సంజీవ రా యుడు, మారెన్న, అభిరామ్, కమ్మూరు గణేష్ మాట్లాడుతూ.. ఆర్డిటి స్వచ్ఛంద సం స్థ జిల్లా నుండి తరలిపోతే పేదల బతుకుల్లో చీకట్లు అలుముకుం టాయ న్నారు. ఇప్పటికే నాలుగు లక్షల 71,200 మంది ప్రత్యక్ష ంగా లబ్ధి పొందా రని లక్ష దాకా గృహాలు నిర్మి ంచుకోగా వ్యవసాయ, ఉపాధి, క్రీడా రంగాలలో ఆర్డిటి చేసిన సేవలు అమోఘమన్నారు. నిరంతరం పేద ప్రజల మన్ననలు పొందుతున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్థాపించిన ఆర్డిటికి కేంద్రంలో ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ కాకుండా అడ్డుకోవడం చాలా బాధాకర మన్నారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రత్యామ్నా యంగా విద్య, వైద్య రంగా లలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీ న వర్గాల పేదలకు అనునిత్యం సాయం చేసిం దన్నారు. ఎస్సీ, ఎస్టీలను ఆర్థిక రాజకీ య సామాజిక రంగాల్లో అభివృద్ధి పరచడానికి ఆర్డిటి కృషి మరవ రానిద న్నారు. ఘన చరిత్ర కలిగిన ఆర్డిటిని కాపాడుకోవడానికి కలిసిక ట్టుగా ఐక్య ఉద్యమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ గ్రామాల నుండి మండల వ్యాప్తంగా ఆర్డిటి మహిళా సంఘాలు, యువకులు, ఎస్వీఎఫ్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సాకే హరి

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సాకే హరి

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ వర్సస్ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గీతాంజలి సృష్టికర్త, నోబెల్ బహుమతి అవార్డు గ్రహీత, భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన రచన పుస్తకములను పుస్తక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి డిప్యూటి లైబ్రరీయన్ పి. కమ్మన్న గారు, అసిస్టెంట్ లైబ్రరియన్ డి.గోవిందు, జూనియర్ అసిస్టెంట్ హెచ్.రామాంజనమ్మ గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్‌ఠాగూర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సాయి విజ్ఞాన్ పాఠశాలలో వరలక్ష్మి వ్రత, రక్షాబంధన్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో నేడు శుక్రవారం, శనివారం సెలవులు కావున వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరు ణా కర్‌బాబు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ..అందరికీ వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు రాఖీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మివ్రతం ఆచరించాలి, పూజా మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మి దేవి ముఖప్రతిమను అలంకరించి పూజను ఆచరించాలని చెప్పారు. అలాగే పాఠశాలలో ప్రత్యేక పూజలను నిర్వహించి తల్లిదండ్రులతో నైవేద్యాలు సమర్పించి మంగళ హరతిని అందించారు. ద్యార్థిని విద్యార్థులకు ప్రసాదం ఇచ్చి ఈ కార్యక్రమాన్నీ ముగించారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థినీలు, విద్యార్థులకు రాఖీలు కడుతున్న దృశ్యం

మాదిగలకు అంతర్గత వర్గీకరణ రిజర్వేషన్లు జారీ చేయండి

II నుంచి ఫ్రీడమ్ పార్క్ వద్ద అహోరాత్రి ప్రతిఘటన

బళ్లారి, ఆగస్టు7(ప్రభాతవార్త): సుప్రీంకోర్టు ఉత్తర్వు జారీ అయి ఏడాది గడిచినా, రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలలోని మాదిగలకు, ఇతర కులాలకు అంతర్గత రిజర్వేషన్లు కల్పించకుండా సమయం వృధా చేస్తోందని తక్షణమే మాదిగలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కరియప్ప గుడిమని, సీనియర్ రచయిత్రి ఎన్.డి. వెంకమ్మలు తెలిపారు.నగరం లోని పత్రికా భవన్‌లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, ప్రభుత్వానికి మాతృ హృదయం ఉండాలని, సమ సమాజాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని మాదిగ ప్రజల ద్వారా ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మాదిగలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారన్నారు. ఎస్సీల అంతర్గత రిజర్వేషన్ ద్వారా మాత్రమే ప్రతి ఒక్కరినీ సమాజంలో ముందు వరుసలోకి తీసుకొచ్చే వీలు ఉంది. మన ముఖ్యమంత్రికి విశాలమైన తల్లి హృదయం ఉంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. అంతర్గత రిజర్వేషన్ల జారీ చేయాలంటూ తమ పోరాటంలో భాగంగా ఈ నెల 11న బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిరవధిక పగలు మరియు రాత్రి ధర్నా ప్రదర్శన జరుపు తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి నుండి ఒక వ్యక్తి చేతిలో దీపం పట్టుకుని ఈ పోరాటానికి అందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు మా పోరాటాన్ని దుర్వినియోగం చేయకూడదని చెబుతూ బిజెపి, జెడిఎస్ పార్టీల నాయకులపై ఆయన విమర్శలు గుప్పించారు. బసవరాజ్ కౌతల్, అంబన్న ఆరోలికర్, సన్న మారెప్ప, గెస్ట్ హౌస్ ఈశ్వరప్ప, రామకృష్ణ, అంజినేయ, హుస్సేనప్ప, అనేక మంది ఈ సందర్భంలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోరాట సమితి నాయకులు

చాగనూరు రాఘవ రెడ్డి దంపతులచే పాఠశాల భవనంకు భూమి

విరాళం గ్రామ ప్రజలచే రాఘవరెడ్డి దంపతులకు సత్కారం

బళ్లారి, ఆగస్టు 07(ప్రభాతవార్త): బళ్లారి రూరల్ నియోజకవర్గం పరిధిలోని చాగనూరు గ్రామంలో పిల్లల విద్యాభ్యాసం కొరకు చాగనూరు గ్రామానికి చెందిన సి. జయలక్ష్మి, రాఘవ రెడ్డి వారి కుమారులు మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాఠశాల భవనం కోసం ఒకటిన్నర ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. తమ ఊరి పిల్లలు చక్కగా విద్యాభ్యాసం చేసి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ భూమిని తాము జిల్లా విద్యాశాఖకు విరాళంగా ఇస్తున్నట్లు ఈ భూమిలో అన్ని వసతులతో కూడిన పాఠశాల భవనాన్ని విద్యార్థుల కోసం నిర్మించాలని అధికారుల్ని కోరినట

చేనేత వర్గాలకు టీడీపీ అండ - చేనేత దినోత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం ఆగస్టు 7 ప్రభాతవార్త

ఏ కష్టమొచ్చినా చేనేత కార్మికులకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. చేనేత దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణం 29వ వార్డులో చేనేతలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు.. చేనేత కార్మికుల్లో మెజారిటీ నూటికి 90 శాతం మంది తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. చేనేత దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన రాయితీలను, సౌకర్యాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేనేత మగ్గాల వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు స్విఫ్ట్ బండకు నీధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇదే కాకుండా కార్మికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు నాయక త్వంలోని తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ ్నట కశాల హనుమంతు, రాష్ట్ర పద్మ శాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం ,కౌన్సిలర్ బుళ్లారి జ్యోతి, బుదురు తిప్పెస్వమి లు పాల్గొన్నారు.

చేనేతలతో సంబరాలు జరుపుకుంటున్న న్న ఎంఎల్ఏ కాలవ

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో రౌడీ రాజకీయం చేస్తున్న టీడీపీ

- ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, పార్టీ పరిశీలకులు వేల్పుల రామలింగారెడ్డిపై దాడి అమానుషం - శరీరంపై రక్తపు మరకలు తప్ప గాయాలు లేవని పోలీసులు మాట్లాడటం విచారకం - రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రౌడీ రాజకీయం చేస్తున్నారని రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మండిపడ్డారు. పులివెందుల మండలం నల్లగొండువారిపల్లెలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వేముల మండలం పార్టీ పరిశీలకులు వేల్పుల రామలింగారెడ్డిపై టీడీపీ మూకలు దాడి చేయడం దారుణమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రయాణిస్తున్న కారును ధ్వంసంచేసి రమేష్‌మాదవ్, రామలింగారెడ్డిను తీవ్రంగా గాయపరిచారన్నారు. ఒక వివాహానికి హాజరైన నాయకులపై ఇలా దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్యని అన్నారు. దాడిని అడ్డుకోబోయిన పెళ్లివారు, తదితరులపై కూడా దారుణంగా దాడికి పాల్పడటం చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక తీవ్రవాద పాలనలో ఉన్నామా అని ఆశ్చర్యమేస్తోందన్నారు. దాడి చేసిన వారిపై కేసులు పెట్టకుండా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను బైండోవర్‌చేసి నిర్బంధించాలని పోలీసులు యత్నిస్తున్నారన్నారు. ఇంత బరితెగించి దాడులు చేసిన టీడీపీ వారిపై కేసులు, అరెస్టులు కూడా లేవంటే రాష్ట్రంలో పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతోందని పోలీసులు కూడా ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారటం శోచనీయమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల సందర్భంగా నామినేషన్ ఘట్టం నుంచి ప్రచారం వరకు హింస, దౌర్జన్యా లు, దాడులు జరుగుతూనే ఉన్నాయని నామినేషన్ రోజు ఎవరైతే దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడ్డారో వారే ప్రతిరోజూ తమ అరాచకాన్ని కొనసాగిస్తున్నారంటే ఎలా అర్థం చేసుకో వాలని ప్రశ్నించారు. ముందు వారిని నియంత్రించాల్సిన అధికారులు గాయప డిన వైఎస్సా ర్‌సీపీ నాయకుల గురించి మాట్లాడుతూ వారి శరీరంలో గాయాలు కనిపించడం లేదు కానీ వారు ధరించిన దుస్తులపై మాత్రం రక్తపు మరకలు కనిపిస్తున్నాయని ఆశ్చర్యం వ్యక్తం చేయడం మరో విడ్డూరమ న్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగానే వైఎస్సా ర్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వా మ్యంలో దౌర్జన్యాలతో సాధించేది లేదని అధికారంలో ఉన్నాము ఏమి చేసినా చెల్లిపోతుందని టీడీపీ వారు భ్రమపడుతున్నారని ఈ విషయాన్ని ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అనంతపురం సప్తగిరి సర్కిల్ ఆగస్టు 7 ప్రభాతవార్త

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వలక్ష్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చైర్మన్ మరియు డైరెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. గురువారం అనంతపురం జేఎన్టీయూ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రంలో బోర్డు సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా హబ్ ద్వారా చేపట్టవలసినపనులపైముందస్తుప్ణాళికరూపొందించేం దుకుసల హాలు,సూచనలుఇవ్వవలసిందిగా బోర్డు సభ్యులను కోరారు. అలాగే ఇన్నోవేషన్ హబ్ మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధికి బోర్డ్ డైరెక్టర్లు తగినంతగా సహకరించాలని కోరారు. అనంతరం అజెండా మేరకు పలు అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే హబ్ స్పోక్ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మా ట్లాడుతూ ఇన్నోవేషన్ సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజికబాధ్యతకిందపారిశ్రామిక సంస్థల ద్వారా నిధులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. స్కిల్స్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు ఎంతగానో దోహద పడనున్నదన్నారు. ముఖ్యంగా యువతకుఆసక్తిఉన్నంగాలలోసరైనది శానిర్దేశంచేయడం, వారికితగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇన్చార్జి కలెక్టర్ పేర్కొన్నారు. అంతేగాక సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వాణిజ్య వేత్తలకు శిక్ష ణఈకేంద్ర ంలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషన ల్ బోర్డు డైరెక్టర్లు కనకా రావు, పి. కె. మురుగన్(జే ఎస్ డబ్లూ య) అనంతపురం జేఎన్టీ యూ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యా లయం కివాడే, యోగేష్ ఇందివర్ (భార త్ ఫోర్జ్) నవీన్ శర్మ (రేమండ్) స్కిల్ డెవలప్మెంట్ నోడల్ అది. కారి ప్రతాపరెడ్డి, కంపెనీ సెక్రటరీ వెంకటేష్ దబ్బర, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, కియా ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్పులు, ప్రతిభా పురస్కరాలు అందజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు మేరకు 202425 సం., ప్రతిభా పురస్కరాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను) జిల్లా ఎస్పీ శ పి.జగదీష్ అందజేశారు. పదవ తరగతి, ఇంటర్, ఎంటెక్, ఎంబిఎ లలో మంచి మార్కులు సాధించిన 107 మంది పోలీసు పిల్లలకు మొత్తం రూ. 6,23,500/ ల విలువ చేసే చెక్కులను జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండి ప్రోత్సహకాలు మరియు ప్రశంసా పత్రాలు ఎస్పీ అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ల్లా ఎస్పీ మాట్లాడారు. పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతో పాటు పోలీ సు కుటుంబాలను గౌరవించాలనే మెరిట్ స్కాలర్ షిప్పులు అందజే స్తున్నాం. పోలీసు పిల్లలు 202425 సం.లో చక్కగా చదివి మంచి మార్కులు సాధించి ప్రతిభా పురస్కరాలు అందుకోవడం ప్రశంసనీయం. మున్ముందు కూడా చదువుల్లో రెట్టింపు కృషి చేయాలి. లక్ష్యం చేరే వరకు అలసత్వం వద్దు. పట్టుదల, కృషి ముఖ్యం. సమాజంలో మంచి పౌరులుగా తయారు కావాలి. ఇతర పిల్లలకు స్ఫూర్తినిచ్చే విధంగా చదువులో రాణించడమే కాకు ండా నిజజీవితంలో కూడా కూడా ఆదర్శంగా నిలవాలి. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో తల్లిదండ్రులు నిరంతరం కష్టిస్తున్నారు. ఎంత ఉన్నత హోదాలు, స్థాయిలకు వెళ్లినా. ఖండాలు దాటినా తల్లిదండ్రులను మరవకండి. శేష జీవితంలో తల్లిద ండ్రులను బాగా చూసుకోండి. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐలు ధరణీ కిశోర్, దేవానంద్, వంశీకృష్ణ, హరినాథ్ , ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్ , జిల్లా పోలీసు కార్యాలయం బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, జి.టి సరోజ, పోలీసు పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పుష్కరాలు అందజేస్తున్న ఎస్పి

హిందీ పోటీ పరీక్షల బ్రౌచర్‌ను విడుదల చేసిన మంత్రి అచ్చన్నాయుడు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

హిందీ సేవా సదన్ రూపొందించిన హిందీ పోటీ పరీక్షల బ్రౌచర్‌ను మంత్రి అచ్చన్నాయుడు ప్రాథమిక స్థాయి నుంచి హిందీని ఒక పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆ సంఘం ప్రతినిధుల బృందం వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక, పారిశ్రామికాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కె.అచ్చన్నాయుడుని కలిసి విన్నవించారు.

6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు హిందీ పోటీ పరీక్షలకు సంబంధించిన బ్రౌచర్‌ను మంత్రి చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రిఅచ్చనా ్నయుడు మాట్లాడుతూ.. హిందీ ప్రచార సభ హైదరాబాద్ స్థాపించబడి 90 సంవత్స రాలు పూర్తి చేసుకుని లక్షల మంది విద్యార్థులకు హిందీ భాషను నేర్పిం చడమే కాకుండా వేల మంది విద్యార్థులను హిందీ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దినందుకు హిందీ ప్రచార సభ హై దం ాబాద్ ప్రతి నిధుల ను అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో సిఎల్. నాయుడు, ప్రచార సంచా లకులు కోనే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ పోటీ పరీక్షల బ్రౌచర్లను విడుదల చేస్తున్న మంత్రి అచ్చన్నాయుడు

డ్రంకన్ డ్రైవ్ పై 53 కేసులు... ఓపెన్ డ్రింకింగ్ పై 93 కేసులు నమోదు

- జిల్లాలో డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై స్పెషల్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 53 డ్రంకన్ డ్రైవ్ కేసులు, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై 93 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా సి.ఐ లు/ ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారులపై వాహనాల తనిఖీలు మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై నిఘా వేసి చర్యలు చేపట్టారు. ఆటోలు, టూవీలర్లు, కార్లు, లారీలు, వ్యాన్లను ఆపి ఆయా డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశముంటుందని గమనించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని సూచించారు... ఈనెలలో మరిన్ని స్పెషల్ డ్రైవ్‌లు ఆగస్టు 10 వరకు: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంకెన్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్, ఆగస్టు 11 వ తేదీ నుండి17 వ తేదీ వరకు వేగాన్ని మించి అతి వేగంగా వెళ్లే వాహనాలపై హై స్పీడ్ డ్రైవ్ ,ఆగస్టు 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిపై హెల్మెట్ డ్రైవ్ , ఆగస్టు 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రమాదాలకి ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించేం దుకు బ్లాక్ స్పాట్ గుర్తింపు డ్రైవ్ నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు

రైతులకు మెరుగైన సేవలు అందించండి.

ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - ఎమ్మెల్యే సునీతను కలిసిన రాచానపల్లి, చియ్యేడు, ముట్టాల నూతన కమిటీల సభ్యులు

అనంతపురం రూరల్, అగస్ట్ 07 ప్రభాతవార్త:

రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైనసేవలు అందించాలని. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కమిటీ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి, చియ్యేడు, ఆత్మకూరు మండల పరిధిలోని ముట్టాల సంఘాలకు సంబంధించి నూతన కమిటీని ఎంపిక చేశారు. రాచానపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా పామురాయి కలిమిశెట్టి రఘు, సభ్యులుగా చిన్నంపల్లికి చెందిన ఎమ్.శ్రీనివాసులు, కొడిమికి చెందిన బండి నారాయణని ఎంపిక చేశారు. చియ్యేడు అధ్యక్షుడిగా చియ్యేడు బోయ లక్ష్మీ నారాయణ, సభ్యులుగా ఆకుతోటపల్లికి చెందిన సాకే శ్రీరాములు, పూలకుంటకు చెందిన సుధాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఆత్మకూరు మండలం ముట్టాలఅధ్యక్షులుగా ముట్టాల బోయ గంతి లింగన్న, సభ్యులుగా సిద్దరాంపురం కురుబ నారాయణప్ప, మదిగుబ్బ బోయ బొమ్మయ్య ప్రకటించాల్సి ఉంది. ఎంపికయ్యారు. వీరంతా బుధవారం సాయంత్రం అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాలసునీతనుమర్యాద పూర్వకంగా కలిశారు. రెండు మండలాలకు సంబంధించిన సుమారు వందమందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కృతజ్ఞతలు తెలిపారు. తమను అధ్యక్షులుగా, సభ్యులుగా నియమించినందుకు ఎమ్మెల్యే సునీతకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా మీకు మంచి పదవులు వచ్చాయని.దీనిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రైతులకు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు ఇవ్వడం,వ్యవసాయ ఇన్ పుట్ సబ్సిడీలను అందిం చడం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం వంటి సేవలను మెరుగ్గా అందిం చాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు సంబం ధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కల్చితంగా తమకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగంచేసుకుం టామని నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు తెలియజేశారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతకు ధన్య వాదాలు తెలుపుతున్న నూతన కమిటీ సభ్యులు

అహుడ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 07 ప్రభాతవార్త

అనంతపురం మరియు హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉన్న ఎంఐజి లేఅవుట్ల పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అహుడా చైర్మన్ టి. సి.వరుణ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వివిధ పట్టణాలలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్ తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ద్వారా ఎంఐజి లేఅవుట్లను అహుడా ద్వారా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మోలిక సదుపాయాల కల్పనలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం జీవో నెంబర్ 148 ద్వారా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ కింద ఉన్న ఎంఐజి లేఅవుట్ లకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం లాంచ్ కాబడిన ఎంఐజి లేఅవుట్లలో ఇప్పటివరకు కేటాయించని ప్లాట్లను కమర్షియల్ యాక్షన్ విధానంలో అమ్మడానికి మరియు అనే రకాల ఆదాయ వర్గాల వారికి అలాగే ఒకే కుటుంబంలో ఎంతమందికైనా ప్లాట్లు కొనుటకు వెసులుబాటు కల్పించడం జరిగిందని ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. తద్వారా మరిన్ని నిధులు సమకూరి త్వరితగతిన లేఔట్లలోని మోలిక సదుపాయాలను నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయుటకు అవకాం ఉందన్నారు. అనంతపురం మరియు రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ని లేఅ వుట్లు, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని లేఔట్లలో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. బుకింగ్ కానీ ప్లాట్లకు త్వరలో కమర్షియల్ యాక్షన్ విధానంలో అమ్మడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గుంతకల్ గుత్తి లేఅవుట్ లో అనంతపురం రూరల్ మండలంలోని రాజన్న పల్లి రాయదుర్గం నియోజకవర్గం మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం తడకలేరు తదితర ప్రాంతాలలో కమర్షియల్ మరియు మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ కన్వెన్షన్ హాల్ అభివృద్ధి పనుల కు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్,హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అహు డా చైర్ పర్సన్ ఈ వరుణ్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సమీక

అన్ని వర్గాలకు సమన్యాయం చేయడమే ధ్యేయం

- ప్రతి కులానికి పదవులు దక్కేలా కృషి - సింగిల్ విండో చైర్మన్ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రతి కులానికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం సహకార బ్యాంకు సింగిల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడు రామన్నచౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. అట్టడుగు వర్గాల ప్రజల మేలుకోసమే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. పథకా లను అమలు చేయలేరని మొదట్లో ప్రతిపక్షాలు ఎద్దేవా చేశారని ఆయన గుర్తు చేశారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే నాలుగు పథకాలను పూర్తి చేశామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి 5వ హామీని కూడా అమలు చేయబోతున్నామన్నారు. అన్నదాతల మేలు కోసం హంద్రీనీవా కాలువ విస్తరణ పనులను కేవలం మూడు నెలల్లో పూర్తిచేసి నీరు విడుదల చేశామని పేర్కొన్నారు. అంతకుముందు సింగిల్ విండో చైర్మన్ గా తలారి మస్తానప్ప, డైరెక్ట ర్లుగా మరో ఇద్దరి చేత ప్రమాణ స్వీకారం చేయి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారా యణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు బోయ గుణశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కెసి హరి కుమార్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమ బిందు, జెడ్‌పిటిసి కదిరప్ప, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి, నాయకులు గుజరి మహమ్మద్ ఖాజా, ఫజులు, హనుమంతు, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

విద్యార్థులు క్రీడల్లో భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సహించాలి

- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి విద్యలోరాణించడంతోపాటు క్రీడల్లో భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సహించాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల 16వ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చైర్మన్ హోదాలో విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు క్రీడలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో క్రీడలు నిర్వహిం చడానికి అవసరమైన సహాయ సహకారాన్ని విశ్వవిద్యాలయం అందిస్తుం దన్నారు. క్రీడలు నిర్వహించేలా ఫిజికల్ డైరెక్టర్లు కీలక భూమిక పోషించాలని సూచించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ఫిజికల్ ఎడ్యుకే షన్‌లో యోగాకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి ఫిజికల్ డైరెక్టర్ యోగాను నేర్చుకుని పిల్లలకు యోగాను నేర్పించాలని సూచించారు. సాంకేతిక సమాజంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో కాలక్షేపం చేస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. క్రీడలను భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా మాన సిక ప్రశాంతతో పాటు శారీరక ఒత్తిడి తగ్గించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విసి సుదర్శన్‌రావును సన్మానిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన తప్పనిసరి

.- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా

అనంతపురం వైద్యం ఆగస్టు 6 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల లో భాగంగా మెడికల్ కళాశాల సామాజిక వైద్య శాస్త్ర విభాగం , ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మెడికల్ విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థినిలకు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్